


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
బుధవారం 04 మార్చి 2026 పేజీలు 8


### జిల్లా పోలీస్ కార్యాలయంలో
# ఘనంగా హోలీ వేడుకలు



**కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో రంగుల వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది,

మిగతా 3లో



# ప్రాణాలను తీసిన హోలీ సంబరం..

- రాయికల్ చెరువులో విద్యార్థి గల్లంతు..
- కలిసి ఈత కోసం హాస్టల్ నుండి వెళ్లి నలుగురు విద్యార్థులు..



**ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( మార్చి 03):** హోలీ సంబరం ఓ విద్యార్థి ప్రాణాల మీదికి వచ్చిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. వివరాలల్లోకి వెలితే షాద్‌నగర్ మున్సిపలిటీ పరిధి శివారులోని సందర్శిని హెటల్ వెనకాల గల నాగర్‌కర్నూల్ జిల్లాకి చెందిన మహాత్మజ్యోతిభా పూలే గురుకుల డిగ్రీ కళాశాలలో గ ద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు అనే విద్యార్థి డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే వ ంగళవారం రాజు తో పాటు మరో ముగ్గురు విద్యార్థులు హాస్టల్ నుండి లంచ్ టైంలో సిబ్బంది కంట పడకుండా వెనక వైపు నుండి గోడ దూకి రాయికల్ గ్రామ చెరువులో ఈత కోసం వె ళ్లారు. సుమారు మూడు గంటల పాటు చెరువులో ఈత సరదాగా గడుపుతుండగా రాజు లోతుగా ఉన్న వైపు పలుమార్లు వె ళ్ళి వచ్చాడు. మరో మారు దూకి వస్తాను అని చెప్పి దూకి ఎంతకి పైకి రాకపోవడంతో తోటి విద్యార్థులు

మిగతా 3లో

# నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

- 90 డేస్ ప్రోగ్రాంలో గ్రామస్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి
- కలెక్టర్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

7లో





# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు

- వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు
- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి03 ):** వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 18వ

మిగతా 3లో

# గడ్డిమందు నిషేధించాలి

- ఐఎంఏ సదస్సులో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గడ్డిమందు (పారాక్వాట్)ను తక్షణమే నిషేధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఐఎంఏ అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వైద్యులు పాల్గొన్న ఈ సమావేశానికి ఎంపీ కడియం కావ్య, మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్, వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, డా. అశోక్, బారకనాథ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తాను పెస్టిసైడ్, పెట్రోకెమికల్, ఫార్మాస్యూటికల్ స్టాండింగ్ కమిటీలో సభ్యునిగా ఉన్నానని తెలిపారు. గతవారం జరిగిన సమావేశం లోనే గడ్డిమందు నిషేధం అంశాన్ని ప్రస్తావించి డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఖచ్చితంగా నిషేధించేలా చర్యలు తీసుకుంటారని గట్టి నమ్మకం వ్యక్తం చేశారు. గడ్డిమందు

మిగతా 3లో

## ఘనంగా సూర్యాపేట 17 వార్డులో హోలీ పండుగ సంబరాలు



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ 17వ వార్డులో ఘనంగా హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కులమత బేధం లేకుండా , మనమంతా ఒకటే అంటూ జరుపుకునే హోలీ పండుగను, సంతోషంగా అంగరంగ వైభవంగాచిన్న పెద్ద తేడా లేకుండా.హోలీ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. హోలీ సందర్భంగా ఒకరికి ఒకరు , హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలే, వాళ్లే బ్యాండ్ మేళల కొట్టుకుంటూ వార్డులో సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శంబయ, రమేష్ ,ఉపేందర్ ,లతీఫ్ ,శివ రూపా, పద్మావతి, స్రవంతి,నవ్యశ్రీ ,రజిని, జానీ బేగం, దీపిక, జానకి, రేణుక, అరుణ, కవిత, ఎల్లమ్మ , మరియు పిల్లలు నవ్యశ్రీ , అమ్ములు, రాజరాజేశ్వరి, గగన్, గణేష్ సుశాంక్ ,టిల్లు శివ ,మనోజ్ , దుష్యంత్, వర్షిత్, చెర్రీ, రిషిక ఉన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.యువతి యువకులు,మహిళలు, చిన్నారులు,చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్న హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ గడిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం సర్పంచ్ కల్లూరు అనిత వెంకట్ రెడ్డి



**మాడ్గులపల్లి, న్యూస్ మేజర్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న ఎంతో మందికి వరం లాంటిదనిఇస్కబావిగూడెంగ్రామ పంచాయతీ సర్పంచ్ కల్లూరి.అనిత - వెంక ట్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన తంగేళ్ల సతీష్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకా రంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తంగేళ్ల సతీష్ రెడ్డి కి మంజూరైన రూ 24 వేల చెక్కును మంగళ వారం గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచిగంటి నాగిరెడ్డి నాయకులు మంచి కంటి జగన్ రెడ్డి, పోతురాజు చంద్రయ్య, సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లిలో ఘనంగా హోలీ వేడుకలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నార్కెట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ హోలీ పండుగ అనేది ఎటువంటి భేదాభిప్రాయాలులేకుండా వివిధ రంగులతో జీవితం రంగుల మయంగా ఆనందంగా ఉండాలని యువకులకు, మహిళలకు, చిన్నారులకు పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చాలు గౌడ్, రామ్ రెడ్డి, సట్టు సత్తయ్య, కొప్పు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్స్ జిల్లా మహేష్, మందగిరి, బకరం జానీ, ఆమనగంటి ఐలయ్య, సామ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోయదొర వేషధారణలో డ్రగ్స్ పై వినూత్న అవగాహన




**వేములపల్లి, మేజర్ న్యూస్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వఉన్నత పాఠశాలకు చెందినఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ సూచించారు. మంగళవారం మండలంలోని అమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగాకొయదొరవేషధారణ లో డ్రగ్స్ పై వినూత్నంగా అవగాహన కల్పించారు.నో డ్రగ్స్ సేవ్ లైఫ్అంటూకరపత్రా లను భక్తులకుపంచుతూఫ్లెక్సీ, మైక్ సెట్ ద్వారా గంజాయి, డ్రగ్స్ ,మత్తు పదార్థాల, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నాడు. ప్రతి ఒక్కరూ రోడ్డునిబంధనలనుపాటించాలన్నారు. జానపద కళలను కాపాడడం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### డ్యాన్సులతో అలరించిన కర్నాటి రమేష్, బండారు కుశలయ్య



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మంగళవారంహోలీ వేడుకలను స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆవరణంలో మిల్లర్లు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. రంగురంగులను చల్లుకుని అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రమేష్, డాక్టరు బండారు కుశలయ్యల ఆటపాటలతో డ్యాన్సులతో అలరించారు. హోలీ పండుగ సంబరాలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళ రామ్ శేఖర్, సెక్రటరీ వెంకటరమణ చౌదరి బాబి, జాయింట్ సెక్రెటరీ పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందే రాము, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రేపాల మధుసూదన్, మాజీ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు, రేపాల అంతయ్య, రైస్ మిల్లర్స్ హోలీ వేడుకలలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి గోపాల్ (60) అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి 10 వేల రూపాయలు, గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ 5,000 రూపాయలు, అవనిగంటి గోపాల్ కుమారుడైన ఆమనగంటి మహేష్ కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాటాడుతూ, గోపాల్ మరణం చాలా బాధాకరమని, ఆవనగంటి మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా తాము అండదండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, వార్డు సభ్యులు సండ్ల లింగయ్య, మరియు పాశం సతీష్ రెడ్డి, జింక శేఖర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో ఘనంగా హోలీ



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామంలో హోలీ వేడుకలను గ్రామ సర్పంచ్ గర్ధాసు విక్రమ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలలో పాల్గొన్న గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులతో చిన్నారులతో, వివిధ రంగులతో మోదుగు పూలతో హోలీ వేడుకలు ఘనంగా డీజే చప్పుళ్లతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డు మెంబర్ వరికుప్పల స్వామి, యువ నాయకులు సింగనబోయిన గణేష్ యాదవ్, చిన్నపాక శ్రీనివాస్, సింగనబోయిన జంగయ్య, మందడి విధ్యాసాగర్ రెడ్డి, మందడి శ్రీధర్ రెడ్డి, కాటపల్లి సిద్ధమ్మ యాదయ్య, రేపాక సత్తయ్య, రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, రాజన్నగారి రమేష్, మంటి లింగస్వామి, మంటి రమేష్, గోళ్లేపల్లి యాదయ్య, చిన్నపాక సురేష్, బొల్ల నర్సింహా, బొల్ల మచ్చి, కంబాలపల్లి శ్రీశైలం, నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ, జిట్టబోయిన వెంకటేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి సంజీవ, గర్ధాస్ శ్రీకాంత్, గడ్డం సాయి, గర్ధాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై తనిఖీలు

### వాహనాలు సీజ్.. కేసు నమోదు: ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకుపట్టణ కేంద్రంలో 60 ఫీట్ల రోడ్డు నందు మైనర్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించి వాహనాలు , సీజ్ చేసి కేసులు నమోదు చేసిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు. మైనర్ డ్రైవింగ్ అదుపు చేయడంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు . ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంబంధించి యువత బంగారు భవిష్యత్తు కోల్పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై సాయిరాం వెంట కానిస్టేబుల్ నరేష్ వర్మ ,నరేష్ రెడ్డి, బుచ్చయ్య ఉన్నారు

# గడ్డిమందు నిషేధించాలి

మొదటిపేజీ తరువాయి...

సేవించిన వారిలో ప్రాణాపాయం అధికంగా ఉంటోందని, బాధితులను ఆసుపత్రిలో చేర్పించడం నుంచి ఇంటికి చేరేవరకు ప్రత్యేక పర్యవేక్షణ అవసరమవుతోందన్నారు. అప్పులబాధ, ఆన్లైన్ గేమింగ్‌లో నష్టాలు, అకస్మాత్తుగా ఉద్యోగాలు కోల్పోవడం వంటి కారణాలతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గడ్డిమందు వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుత వ్యవస్థ డబ్బు కోణంలోనే నడుస్తోందని, మానవత్వం కోణం తగ్గిపోతోందని పేర్కొన్నారు. రాజకీయాలను పక్కనబెట్టి సమాజాన్ని సరిదిద్దే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, గడ్డిమందు నిషేధం కోసం ఐఎంఏ చేస్తున్న ప్రయత్నానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

- యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరిక



**యాలాల మేజర్ న్యూస్ (మార్చి 3):** మండలంలో ఎక్కడా అధికారిక ఇసుక రీచ్‌లు లేవని,అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం బెన్నూర్ గ్రామ వాగు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా, డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతులు లేవని తేలింది. ట్రాక్టర్ నంబర్ టీఎస్ 34 టీఏ 2610గా గుర్తించి టాక్టర్ ను యాలాల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఎక్కడా ఇసుక రీచ్‌లు లేవు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము అని స్పష్టం చేశారు.

## ఉమ్మడి శామీర్ పేట మండలంలో ఘనంగా హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో పాల్గొన్న అలియాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డ్ కౌన్సిలర్ గాదె వెంకటేష్



హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎంసీపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 03):** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ శామీర్ పేట డివిజన్ లో , అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలా వ్యాప్తంగా పెద్దలు, యువత, పిల్లలు,మహిళలు ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా కేరింతలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు.సోమవారం రాత్రి ఆయా వార్డుల లోని ప్రధాన చౌరస్తాలో కామ దహనం నిర్వహించారు. పెద్దలు, యువకులు , పెద్ద ఎత్తున కేరింతల కొడుతూ ఉత్సాహంగా కామ దహనంలో పాల్గొన్నారు.

# ప్రాణాలను తీసిన హోలీ సంబరం..

మొదటిపేజీ తరువాయి...

భయంతో కొంత సేపు వేచి చూస్తుండగా పరిసర ప్రాంత వారు పలువురు విషంపై ఆరా తీయగా చెరువులో తమ మిత్రుడి దూకి పైకి రాలేదని చెప్పడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. తోటి విద్యార్థులు భయంతో అక్కడి నుండి పరారైనట్లు తెలిపారు. విషయాన్ని రాజు తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ వారికి సమాచారం ఇచ్చి రాజు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థుల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉంటాం అయినా విద్యార్థులు తెలిసి తెలియక సరదాల పేరుతో సిబ్బందిని ఏమార్చి ఇలా వ్యవహరిస్తుండం పట్ల కళాశాల ప్రిన్సిపల్ సత్యనారయణరెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు.

**రాజు ఎక్కడున్నావు నాయనా...**

రాజు ఎక్కడున్నావు నాయనా అంటూ కన్న తల్లి అరణ్య రోధన అక్కడి వారి హృదయాలను ద్రవింపజేసింది. మారాజు ఎక్కడ అంటూ బోరున విలపించారు కన్నవారు. చేతికొచ్చిన కొడుకు చెరువులో గల్లంతు అయ్యాడు అనే చేదు నిజాన్ని జీర్ణించుకోలేని కన్నవారి ధీన స్థితి చూపరులను కంటతడి పెట్టించింది. అన్న ఎక్కడమ్మ అంటూ చెల్లి, తమ్ముడు కన్నతల్లిని ప్రశ్నిస్తున్న తీరు అయ్యో అంటూ బంధువులు కన్నీటీపర్యాంతమవుతున్నారు. చీకట్లో రాజు ఆచూకీ కోసం చేస్తున్న ప్రయత్నాలను అధికార యంత్రాంగం ముమ్మరం చేస్తుంది.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ఘనంగా హోలీ వేడుకలు



మొదటిపేజీ తరువాయి...

హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. “మంచి చెడుపై గెలుపును సూచించే రంగుల పండుగ అయిన హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగును, ఆనందాన్ని నింపాలి” అని ఆమె అన్నారు. అలాగే, జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ సభ్యులని, నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి పరస్పర ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఉమెన్ ఇన్స్పెక్టర్,ఇన్స్పెక్టర్ లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ లు, ఆర్ ఎస్ ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి...

వార్డులో కౌన్సిలర్ మంగలి కళ్యాణియాదగిరి ఆధ్వర్యంలో బోరు మరమ్మత్తులు చేయించారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వేసవి సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీటి సమస్య ఉన్న కాలనీలను గుర్తించి కొత్తబోర్లు, పాత బోర్లకు మరమ్మత్తులు చేయించి వాడకలోకి తీసుకొస్తామని చెప్పారు. మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు

▶▶ అసత్యాలను మానుకోవాలి ▶▶ నిరాధారమైన ఆరోపణలతో ▶▶ పబ్బం గడుపుతున్న మాజీ సర్పంచ్ సురేష్

▶▶ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 03) మహేశ్వర మండలంలోని సిరిగిరిపురం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సర్పంచ్ పత్రికా ప్రకటనలలో తెలుపుతూ గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మాజీ సర్పంచ్ కాసుల సురేష్ పోటీ చేసి ఘోరంగా ఓటమిపాలైన జీర్ణించుకోలేక గ్రామపంచాయతీ లో జరుగుతున్న అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాడని ఆరోపించారు. సర్పంచ్, వార్డు సభ్యులపై సత్య దూర ఫిర్యాదు చేస్తూ పాత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టుకుంటూ పలు పత్రికల్లో ప్రకటన ఇస్తూ అబ్బంగడుపుతున్నాడని అన్నారు. మండల అధికారులకు ఫిర్యాదు చేయడంతో అవి అసత్యాలను తెలవడంతో ఏమి చేయలేక లేనిపోని ఆరోపణ చేస్తున్నారని అన్నారు. అసత్యాలను ప్రచారం చేస్తూ గ్రామాభివృద్ధికి ఆటంక కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని సిరిగిరి పురం గ్రామం ప్రజల తరఫున హెచ్చరిస్తున్నామని తెలిపారు. పల్లె ప్రకృతి వనములో ఎండిపోయిన చెట్లను అధికారుల అనుమతి తీసుకొని తొలగించడం జరిగిందని దీనికి బదులుగా యువత కోసం ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, వాలీబాల్ షటిల్ కోర్టు పనులను ప్రారంభించడం జరిగిందని సర్పంచి వివరించారు. గ్రామపంచాయతీ పరిధిలో స్మశాన వాటిక సబ్జా అంటూ ఆరోపణలు చేశారని గ్రామానికి నీటి సరఫరా బోర్లు పరిసరాలు మరియు స్మశాన వాటికకు వెళ్లే దారిలో చెత్త వేయకుండా శుభ్రం చేయించడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డుపై చెత్త వేయించి ఫోటోలు తీసుకుని వాటితో అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తీసుకున్న వాటర్ ట్యాంకును నాసిరకంగా ఉండటంతో పాడైందని దానికి మరమ్మత్తులు చేయిస్తుంటే వాడడం లేదని ఫిర్యాదు చేయడం సబబు కాదన్నారు. గతంలో రోడ్లను, డ్రైనేజీలను నాసి రకంగా వేయించాలని మరమ్మతులు చేయకపోవడం ఇప్పుడు మరమ్మత్తులు చేయిస్తుంటే ఓర్వలేక ఆరోపణ చేస్తున్నారని అన్నారు. వడ్డెర, నాయి బ్రాహ్మణులకు సంబంధించిన స్మశాన వాటికలు కబ్జా కాకుండా వారి యొక్క అభ్యర్థన మేరకే చుట్టూ ఫ్రీ కాస్ట్ తో కాంపౌండ్ వేయించడం తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా చేయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇంత అభివృద్ధి పనులు చేస్తున్న లేనిపోని ఆరోపణ చేస్తూ వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నాడని మరొకసారి సర్పంచ్,వార్డు సభ్యుల పైన సామాజిక మాధ్యమాలలో ఇష్టమొచ్చినట్టుగా పోస్టులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తడకల నాగమణిమహేష్, వార్డు సభ్యులు సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను విమర్శిస్తే ఖబడ్దార్

**మద్దెల ప్రేమ్ గౌడ్‌ను హెచ్చరించిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 03 )గత కొన్ని రోజుల క్రితం కేటీఆర్ పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మద్దెల ప్రేమ్ గౌడ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజా నాయకుడు ప్రకాష్ గౌడ్ అని అన్నారు. చిన్న కార్యకర్త నుండి పెద్ద స్థాయి నాయకులు వరకు తేడా లేకుండా ఏ అర్ధరాత్రి తన ఇంటి గడప తడితే చాలు నేనున్నానని వారి సమస్యను పరిష్కరించే మంచి మనిషి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై విమర్శలు చేస్తావా అని మండిపడ్డారు. మూసి బాధితులకు మెరుగైన నష్టపరిహారం ఇచ్చేదాకా మూసి ప్రక్షాళన చేపట్టవదని రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రతినిత్యం పోరాడుతున్న వ్యక్తి మన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అలాంటి ప్రజా నాయకుడిని పై ని స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ ప్రేమ్ గౌడ్ అని హెచ్చరించారు. ఇన్ని సంవత్సరాలు ఎమ్మెల్యే అండ లేనిదే నీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకున్నావా? అవసరం ఉన్నప్పుడు ఎమ్మెల్యే ను కాకా పట్టి నేడు పార్టీ మారగానే విమర్శిస్తావా! గతంలో నిన్ను ఎంపీటీసీగా గెలిపించింది ఎవరు నువ్వు కార్పొరేటర్ గా ఎలా గెలిచావు మర్చిపోయావా అని చురకలు అంటించారు. ప్రజలను పట్టించుకోకపోతే నాలుగు సార్లు భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా ఎలా గెలిచారు. రాజకీయంగా నువ్వు ఎదగడానికి ఎమ్మెల్యే కారణం కాదా ఒక్కసారి గుర్తుచేసుకో గతాన్ని మరిచిపోయావా అని పేర్కొన్నారు. వెంటనే ఎమ్మెల్యేకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. రాజకీయంగా ఎదగాలంటే ప్రజలకు మంచి పనులు చేసి గుర్తింపు తెచ్చుకో అంతేగాని స్థాయికి మించిన విమర్శలు తగవు అని హితవు పలికారు.

# ఘనంగా హోలీ సంబరాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి03 ): చేవెళ్ల మున్సిపల్ పరిధి, మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కామ దహనం చేశారు. మంగళవారం చిన్న, పెద్ద తేడా లేకుండా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒకరి నొకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఉత్సహంగా జరుపుకున్నారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కౌన్సిలర్ మీనాక్షిసత్యనారాయణ, 8 వార్డులో కౌన్సిలర్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి, 11వ వార్డులో కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యలో. మండలంలోని కమ్మెటలో సర్పంచ్ ముంద్రిక పద్మాక్రిష్ణగౌడ్, ముడిమ్యాలలో సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, గొల్లపల్లిలో సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్, రావులపల్లిలో సర్పంచ్ రామచంద్రయ్యగౌడ్, ఆలూర్‌లో సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్, కుమ్మెరలో సర్పంచ్ అనురాధ ఆశోక్‌ల ఆధ్యర్యంలో కామ దహనం నిర్వహించి హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా పండుగలు అందరు కలిసి మెలిసి జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ డిమాండ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి03 ): నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడిపిస్తున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హోలీ పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవులున్నప్పటికి చేవెళ్లలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ మాత్రం స్కూల్ నడిపిస్తుందని మండిపడ్డారు. సెలవు రోజున పాఠశాల నడిపిస్తూ విద్యార్థులపై అధిక భారం మోపడం తగదన్నారు.కార్పోరేట్ విద్యాసంస్థల పేరుతో విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ, మల్లేష్, లోకేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

# గ్రామ కూడళ్లలో కాముని దహనం... ఉల్లాసంగా హోలీ సంబరాలు








కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 03): కాముని పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం రాత్రి మండలంలోని పలు గ్రామాలలో కాముని దహనం నిర్వహించారు. మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దలు,యువకులు,చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

★ కొత్తగూడలో సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కాముని దహనం నిర్వహించారు. మంగళవారం హోలీ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

★లేమూరులో సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇమ్మిడి జంగయ్య ఆధ్వర్యంలో కాముని దహనం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సర్పంచ్ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం నుండే చిన్నారులు,యువకులు,పెద్దలు రంగులు చల్లుకుంటూ హోలి సంబరాలు జరుపుకున్నారు.

★కందుకూరు మండల కేంద్రంలో నవతరం యూత్ ఆధ్వర్యంలో కాముని దహనం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు తాళ్ల అఖిల్ కుమార్, మాజీ అధ్యక్షులు, సభ్యులు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

★జైత్వారంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి యువకులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.



# పౌర్ణమి-హోలీ శుభయోగంలో వెంకులోనిగుట్ట గిరి ప్రదక్షిణ ఘన వైభవం

- వేద మంత్రోచ్చారణల మధ్య పల్లకి సేవతో స్వామివారి ప్రదక్షిణ ప్రారంభం
- ఎంపీ ఈటల రాజేందర్, స్వామీజీ రామానంద ప్రభూజీ,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొనడం విశేషం
- లక్ష్మీ జయంతి సందర్భంగా విశేష పూజలు... భక్తులకు లక్ష్మీ గవ్వల పంపిణీ







**కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 3):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని వెంకులోని గుట్టపై వెలసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమం పౌర్ణమి సందర్భంగా మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. పౌర్ణమి, హోలీ పండుగ, శ్రీ లక్ష్మీ అమ్మవారి జయంతి యోగం ఏకకాలంలో రావడంతో కార్యక్రమం విశేష ఆధ్యాత్మికోత్సాహంతో సాగింది. ఉదయం ఐదు గంటలకు వేదోత్తములు ఆదిత్య శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం పల్లకి సేవతో గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. గోవింద నామస్మరణలతో, భజనలతో భక్తులు గిరులను మార్మోగించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యు లు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, శ్రీ సాయి ధామం దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద ప్రభూజీ, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

**భక్తి మార్గమే శ్రేయోమార్గం: పీఠాధిపతి**

శ్రీశ్రీశ్రీ రామానంద ప్రభూజీ మాట్లాడుతూ,... భక్తి, ధర్మాచరణ, సత్సంకల్పమే జీవితానికి నిజమైన సంపద అని పేర్కొన్నారు. పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా మనసు పవిత్రమై కుటుం బాల్లో శాంతి, ఐశ్వర్యం నెలకొంటాయని ఆశీర్వదిం చారు. లక్ష్మీ జయంతి యోగంలో అమ్మవారిని ఆరాధించడం ఆధ్యాత్మికంగా, సామాజికంగా శ్రేయస్సు కలిగిస్తుందని తెలిపారు.

**భక్తుల సేవే మా ధర్మం: ఆలయ చైర్మన్**

ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ,.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ట్రస్టు ప్రధాన కర్తవ్యమని అన్నారు. ప్రతి పౌర్ణమి నాడు మరింత వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని వెల్లడించారు. భక్తుల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

గిరి ప్రదక్షిణ అనంతరం శ్రీ లక్ష్మీ అమ్మవారి జయంతి సందర్భంగా విశేష లక్ష్మీ పూజ నిర్వహించి లక్ష్మీ గవ్వలను భక్తులకు పంపిణీ చేశారు. దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, అశేష భక్తజనం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వెంకులోనిగుట్ట ప్రాంతం అంతా భక్తి పరవశంతో మార్మోగింది.

## అభివృద్ధి పథంలో కొత్తపల్లి...

- అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి..సర్పంచ్ దీపికా పాపిరెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్,(మార్చి 3):** ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని సర్పంచ్ దీపికా పాపిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో 10 లక్షల ఈజీఎస్ నిధులతో వర్క్ షేడ్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే అందుబాటులోకి తెస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చొరవ తీసుకుంటారని అన్నారు. గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాపిరెడ్డి,ఉపసర్పంచ్ జాఫర్, వార్డ్ నెంబర్లు నాగభూషణం,హరీష్ రెడ్డి,గోపాల్ యువజన సంఘాల సభ్యులు పోచయ్య,ప్రవీణ్ వీఏవోలు కవిత,సరిత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి వారి సన్నిధిలో విఠల్ నాయక్ ఫ్యామిలీ

- ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మేలుగాలి
- మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ విఠల్ నాయక్ వెల్లడి



స్వామి వారి సన్నిధిలో విఠల్ నాయక్

**తాండూరు ,మేజర్ న్యూస్ (మార్చి 03):** ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మేలుగుతూ, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి అని తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. విఠల్ నాయక్ తన సతీమణి ఐన ప్రధాన ఉపాధ్యాయురాలు కిష్టమ్మతో పాటు పలువురితో కలిసి మంగళవారం నాడు కర్ణాటక రాష్టంలోని ఘనుగా పూర్‌లో వెలసి ఉన్న శ్రీ దత్త త్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమలు చేయడానికి ముందుకు రావాలి అని అన్నారు. హోలీ పౌర్ణమి సందర్బంగా త్రివేణి సంగమంలో నది స్నానం చేసి పూజలు చేశారు పౌర్ణమి రోజు చేసిన పూజలు, దానాధర్మలతోని ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు అన్నీ దానాలా కన్నా అన్నదానం మహా గొప్పది అని అన్నారు.ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం, వేడుకల సన్నాహక సమావేశం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 03)** మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 50 వసంతాలు వివాహ వార్షికోత్సవ వేడుకలను(గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్) పురస్కరించుకొని చేపట్టనున్న కార్యక్రమాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఘట్‌కేసర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు మల్లారెడ్డి గ్రూప్ యూనివర్సిటీల చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు కాగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 10 నుండి 17 వరకు కాచవాని సింగారం నారపల్లి సెంటర్ గ్రౌండ్స్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు, టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేయనున్నట్లు డాక్టర్ భద్రారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఫిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పోచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సామల సందీప్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింబయోసిస్‌లో ఘనంగా నెక్సాథాన్ 2026 కార్యక్రమం

**★దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థుల హాజరు**



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 03): సాంకేతికత ఆధారంగా వాస్తవ సమస్యలకు పరిష్కారాన్ని చూపడమే నెక్సాథాన్, హ్యాకథాన్‌ల ప్రధాన లక్ష్యమని ఆల్గోభారత్ రీజినల్ అంబాసిడర్ ఆకాష్ మల్లారెడ్డి అన్నారు. ఆధునిక సాంకేతికతతో ముందుకు సాగుతున్న విద్యార్థులు భావి భారతంలో ఉన్నతస్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఈనెల 2నుండి రెండురోజుల పాటు కొనసాగిన నెక్సాథాన్ 2026 కార్యక్రమం మంగళవారం ముగిసింది. డైరెక్టర్ ప్రొఫెసర్ రాజనీకాంత్ ఆలువాలు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకాగా ఆల్గోభారత్ రీజినల్ అంబాసిడర్ ఆకాష్ మల్లారెడ్డి, ఆల్గోభారత్ హైదరాబాద్ అంబాసిడర్ డానిష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా బ్లాక్‌చైన్ సాంకేతికతలో ఉన్న విస్తృత అవకాశాలు, పరిశ్రమల్లో పెరుగుతున్న అవసరాలపై వారు విద్యార్థులకు వివరించారు. ఈ హ్యాకథాన్‌లో అనురాగ్ యూనివర్సిటీ, విద్యా జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బివిఆర్‌ఐటీ నర్సాపూర్ సహా), సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (హైదరాబాద్), ఎస్‌వీకేఎమ్‌స్ ఎన్‌ఎమ్‌ఐఎమ్‌ఎస్ హైదరాబాద్, చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ,చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), విజ్ఞాన్ భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మహీంద్రా యూనివర్సిటీ, ఆదిత్య యూనివర్సిటీ, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజ్, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్గోరాండ్ బ్లాక్‌చైన్ ఫీచర్లను వినియోగించి ఫిన్‌టెక్, డిజిటల్ ఐడెంటిటీ, డేటా సెక్యూరిటీ తదితర రంగాల్లో వినూత్న పరిష్కారాల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి రూపొందించిన ప్రాజెక్టుల పట్ల ముఖ్య అతిథులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనివర్సిటిలు, కళాశాలల విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మాతృవియోగం

★మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 03): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ తల్లి గుర్కా మంగమ్మ మంగళవారం ఉదయం తన స్వగ్రామమైన కడ్తాల్ మండలం చల్లంపల్లిలో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మంగమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తల్లికి నివాళులర్పించినవారిలో టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మైసిగండి మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మా, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చేగూరి వెంకటేష్, చందోజీ, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# అవురుపల్లి సమగ్రాభివృద్ధికొరకు ఎమ్మెల్యేకు వినతి

★గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరిన నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరిగిందని అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు వార్డుసభ్యులు బాలమోని వెంకటయ్యగౌడ్, గౌని పార్వతమ్మ, నాయకులతో కలిసి హైద్రాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని, అదేవిధంగా గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండ చర్యలు చేపట్టాలని విన్నపించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అవురుపల్లి గ్రామాభివృద్ధి సంపూర్ణ సహకారం అందిస్తానని హామి ఇచ్చినట్లు బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్ వివరించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినవారిలో వార్డుసభ్యులు బాలమోని వెంకటయ్యగౌడ్, గౌని పార్వతమ్మ, బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని యాదయ్యగౌడ్, రఘుకిషోర్‌రెడ్డి, అలువాల వెంకటయ్యగౌడ్, నాగిల్ల శ్రీరాములు, ఇటికాల రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.

# నారా భువనేశ్వరిని కలిసిన యాదిలాల్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 03)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరినీ హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల అవార్డు అందుకున్న ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో టిడిపి పార్టీ పరంగా చేస్తున్న కార్యక్రమాలను భువనేశ్వరికి వివరించినట్లు యాదిలాల్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె సూచించినట్ల ఆయన పేర్కొన్నారు.

# 10 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సన్న వడ్ల బోనస్ ఎక్కడ?

**- 3 నెలలు కావస్తున్నా మొక్కజొన్నల డబ్బులేమయే....! - మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:0 3): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల దగ్గర నుంచి గిట్టుబాటు ధర తో పాటు కింటా సన్న వడ్ల కు 500 రూపాయల చొప్పున నేరుగా రైతుల కాతా లో జమచేస్తమని ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోయారు అని ఆయన అన్నారు. అలాగే మొక్కజొన్నలు అమ్మి మూడునెలలు కవాస్తున్న ఇప్పటికీ సన్న వడ్ల బోనస్ లేదు, మొక్కజొన్నల డబ్బులు లేవు అని ఆయన అవేదన వ్యక్తం చేశారు. స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు ధాన్యము కానీ, మరి ఏ ఇతర పంటలను కేవలం 48 గంటలలో రైతుల కు నేరుగా బ్యాంక్ అకౌంట్ ల లో జమచెస్తమని తెలిపారని ఆయన గుర్తు చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని, మొక్కజొన్నల ను పండించి మీకు అమ్మినామని, డబ్బులు మాకు యసంగి వరి సాగు కు పెట్టుబడి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూశామని ఆయన అవేదన వ్యక్తం చేశారు. మేము వరి సాగు కు పెట్టుబడి అందాకా ప్రయివేట్ వ్యాపారుల వద్ద అప్పుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సన్న వడ్ల బోనస్ ను, మొక్కజొన్నల డబ్బులు నేరుగా రైతుల కాతాలలో జమచేయాలని మిదిగడ్డ బాబు రావు కోరారు.

# తుంపల్లిలో ఎల్కా గూడెం, గ్రామాలలో ఐ మాక్స్ లైట్లకు శంకుస్థాపన



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:3): మండల పరిధిలోని తుం పల్లి లో, ఎలుక గూడెం గ్రామాలలో మంగళ వారం నాడు ఐ మాక్స్ లైట్ల అమరిక కోసం శంకుస్థాపనలు చేశారు. మొదటగా తుం పల్లి లో సర్పంచ్ బోయ రామచంద్రయ్య ఐ మాక్స్ లైట్ల కొరకు భూమి పూజా చేశారు. అలాగే ఎలుక గూడెం లో సర్పంచ్ చాకలి బంద్యయ బుమి పూజా చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, చంద్రబాబు గౌడ్, ఇరాని జంగయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిహ్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 03): యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ బి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడకు చెందిన ముదావత్ విజయ్ తన సోదరుడు ముదావత్ భాస్కర్ (35), తుక్కుగూడ అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఫుడ్ ట్రక్ లో టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. ఈనెల 2న రాత్రి 8 గంటలకు విజయ్ టిఫిన్ సెంటర్ లో ఉన్నప్పుడు, అతని సోదరుడు భాస్కర్ ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో విజయ్ తన సోదరుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు.గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు.విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి అని తెలిపారు.తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు.

# ఒక ఇంజెక్షన్ కోసం 1.5 కోట్లు

- ప్రాణాల కోసం పోరాడుతున్న చిన్నారి ఆర్యన్స్‌కు అండగా నిలుద్దాం
- బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన 22 నెలల చిన్నారి ఆర్యన్స్ అరుదైన ప్రాణాంతక వ్యాధి అయిన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఎ) టైప్ 2తో ప్రాణాల కోసం పోరాడుతున్నాడు. ఈ వ్యాధి కారణంగా శరీర కండరాలు రోజురోజుకు బలహీనపడుతూ, చిన్నారి నడవలేని పరిస్థితికి చేరుకున్నాడు. చిన్న వయస్సులోనే తీవ్ర ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల సూచన మేరకు చిన్నారి పూర్తిగా కోలుకోవాలంటే ఒకే ఒక్క ప్రత్యేక ఇంజెక్షన్ అవసరమని, దాని ఖర్చు సుమారు రూ.1 కోటి 50 లక్షలు అవుతుందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు నవీన్, కిరణ్ అంత భారీ మొత్తాన్ని సమకూర్చలేని పరిస్థితిలో ఉండటంతో దాతలను సహాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసంలో కలసి తమ బిడ్డ పరిస్థితిని



వివరించారు. చిన్నారి స్థితి విన్న ఆయన తీవ్రంగా మనసు కృంగిపోయి, తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దాతలు, సేవా సంస్థలు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి చిన్నారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజం మొత్తం సహకారం అందిస్తే చిన్నారి ఆర్యన్స్ సాధారణ పిల్లల్లా ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

–సహాయం కోసం వివరాలు:
పేరు: ఆర్యన్స్ (22 నెలలు)
తల్లిదండ్రులు: నవీన్ – కిరణ్
ఫోన్ / ఫోన్‌పే / గూగుల్ పే: 9963292482 (ఎ. నవీన)
ఇన్స్టాగ్రామ్: @aryansh_fights_sma_type2
మన చిన్న సహాయం ఒక చిన్నారి జీవితాన్ని కాపాడగలదు.

# వన్య ప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత..

- ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి..
- శాంతివనం పార్కులో ఘనంగా ప్రపంచ వన్యప్రాణాల దినోత్సవం..
- వేసవిలో అడవుల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన..
- ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ శరత్ చంద్ర రెడ్డి
- యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు సాయి దత్త, మధు..






**మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 03 :** వన్య ప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత అని ప్రతీ ఒక్కరు సహకరించాలని ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధి శాంతివనం పార్కులో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వేసవిలో అడవుల్లో అగ్ని ప్రమాదాలపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్రారెడ్డి,యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులుసాయి దత్త, మధు లు పాల్గొని వన్యప్రాణుల ప్రాముఖ్యత మరియు పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. వన్యప్రాణుల కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అదే విధంగా వేసవి కాలం రానన్నడంతో అడవుల్లో పార్కుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ ఎన్జీఓ సభ్యులు సాయి దత్త,ఎన్ మధులు పాల్గొని యానిమల్స్ మానవులకు మధ్య సత్సంబంధాన్ని తెలియజేశారు. మూగజీవులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని వాటికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని కోరారు.వేసవిలో మనవంతు సాయంగా పక్షులకు మిద్దెపైన నీటి తొట్టెలు,ఆహారం అందించాలని, అలానే కాలనీలలో పశువులకు, ఇతరాత్ర జీవులక నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తే నీటి దాహర్తిని తీర్చవచ్చని వన్యప్రాణులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, ఎన్జీవోస్, శాంతి వనం పార్క్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్




సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 3 ):** కొడంగల్ మండలంలోని నాగారం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల ప్రశాంతకుమారి మదనసింహారెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హోలీ వేడుకలు





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 03):**ఘట్‌కేసర్‌లో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీవాసులు చేరుకుని రంగులు చల్లుకున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు చల్లారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు.

## పరిగిలో ఘనంగా హోలీ వేడుకలు...






**పరిగి.మేజర్ న్యూస్ (మార్చి 03)**పరిగిలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి పట్టణంలో పలు కాలనీలలో కామ దహన కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం ఉదయం హోలీ వేడుకలు జరుపుకున్నారు. పట్టణం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంగా హోలీ పండుగ ను జరుపుకున్నారు.





# బిల్డింగ్‌పై నుంచి దూకి యువతి ఆత్మహత్యాయత్నం

**- సకాలంలో అత్యవసర వైద్యం అందించిన కీసర 108 సిబ్బంది - తమ్ముడు మృతిని తట్టుకోలేక ఘటన**

కీసర, మేజర్ న్యూస్:కీసర మండలం కుందనపల్లి రామలింగేశ్వర కాలనీలో యువతి బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది అత్యవసర వైద్యం అందించి ఆమెను ప్రాణాపాయం నుంచి కాపాడారు. స్థానికుల కథనం మేరకు, కుందనపల్లి రామలింగేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న బింగి చంద్రిక (22), తండ్రి బింగి బాలాజీ, తన పిన్నమ్మ కుమారుడు ప్రవీణ్ మృతిని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడింది. రెండు రోజుల క్రితం కీసర మండలం రాంపల్లి దాయర గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ప్రవీణ్ ఉరివేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే. తీవ్ర విషాదంలో ఉన్న చంద్రిక మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ముందుగా బాత్రూమ్ క్లీనర్ ద్రావకం సేవించి, అనంతరం ఇంటి పైభాగం నుంచి దూకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బిల్డింగ్‌పై నుంచి దూకడంతో ఆమె స్పృహ కోల్పోయింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది ఈఎంసీ చిత్రం రవి, పైలట్ నవీన్ ఘటనాస్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న యువతిని స్కూప్ స్ట్రెచర్ సాయంతో అంబులెన్స్‌లోకి తరలించారు. అనంతరం అత్యవసర చికిత్స అందిస్తూ గ్లూకోజ్ ద్రవాలు ఎక్కించి, ఆక్సిజన్ అందించారు. మెడకు సీ-కాలర్ అమర్చి జాగ్రత్తలు తీసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108 ఈఆర్‌సీపీ వైద్యుడు డాక్టర్ కాశీరెడ్డి సూచనల మేరకు చికిత్స కొనసాగించారు.తదుపరి ఆమెను నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. సకాలంలో స్పందించి యువతిని ప్రాణాపాయం నుంచి తప్పించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# డ్వాక్రా మహిళ సంఘాల భవన నిర్మాణానికి శ్రీకారం

**గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం - సర్పంచ్ కుక్కల పద్మమ్మ గోపాల్**



షాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03) షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పద్మమ్మ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామ మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మమ్మ గోపాల్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. డ్వాక్రా భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, అంజయ్య, ధర్మ బిక్షం, రమేష్, పంచాయతీ కార్యదర్శి శంకర్, రాజు, బుగ్గ రాములు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో పెళ్లి కుమారుడికి తీవ్ర గాయాలు -నుజ్జునుజ్జైన కారు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి03 ): పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్తున్న పెళ్లి కుమారుడికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన పటేల్ ప్రవీణ్ వివాహం ఈనెల 5వ తేదిన ఉంది. పెళ్లి కార్డులు పంచేందుకు ఉదయం బ్రిజ్జా కారులో చేవెళ్లకు వస్తుండగా చేవెళ్ల మండలం దామరిగిద్ద పెట్రోల్ బంక్ వద్ద టిప్పర్ లారీ స్విఫ్ట్ కారుతో పాటు బ్రిజ్జా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బ్రిజ్జా కారు నుజ్జునుజ్జై పెళ్లి కుమారుడు పటేల్ ప్రవీణ్‌కు కాలు విరిగిపోగా తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు







ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్03) ఆమనగల్లు మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ వేడుకలను ఉత్సాహంగా, ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, పెద్దలు, యువతి, యువకులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. సోమవారం రాత్రి కాముని దహన వేడుకలను పట్టణంతో పాటు ఆయా గ్రామాలలో ప్రజలు యువకులు పాల్గొని ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం ఉదయం నుండి ఆమనగలు పట్టణ కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు హోలీ వేడుకలను చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తదితర గ్రామాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా హోలీ వేడుకలు జరుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి. ఐదో వార్డ్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము, వివిధ పార్టీల నాయకులు, యువతి, యువకులు, చిన్నారులు, మహిళలు తదితరులు ఉన్నారు.



# చౌదరి గూడెంలో 18 లక్షల రూపాయలతో ఐ మాక్స్ లైట్స్‌కు గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ శంకుస్థాపన





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:3): మంగళవారం నాడు చౌదరి గూడెం లో నీ చౌరస్తాలో ఐ మాక్స్ లైట్స్ కు సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలని మన ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థ ల అధ్యక్షుడు వీర్ల పల్లి శంకరన్న ఆదేశానుసారం తో మండలంలో నీ గ్రామాలలో ఐ మాక్స్ లైట్ల ను ఎమ్మెల్యే శంకరన్న మంజూరీ చేశారని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు గౌడ్, ఉప సర్పంచ్ అజ్జు, గుట్టం పల్లి సర్పంచ్ ఇరాని జంగయ్య, తూం పల్లి సర్పంచ్ బోయ రామచంద్రయ్య, పీర్జా పూర్ సర్పంచ్ నర్సింహులు, ఎలుక గూడెం సర్పంచ్ చాకలి బంద్యాయ, ధీమా నిలయా, బెక్కమ్ శశిధర్, ఎదిర మాజీ సర్పంచ్ బాల్ రాజు, కలకొండ యాదయ్య, ఎం. సత్యాయ్యా, ఏళ్లేశ్వర్, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిహ్మారెడ్డి, పొట్ల లక్ష్మణ్, కాసులా బాద్ పాపయ్య, రాజేష్, యాదగిరి గౌడ్, రాఘవేందర్ గౌడ్, వెంకట్ రాములు, ఎదిర రవికుమార్, శివ మౌళి, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇర్విన్‌లో ఘనంగా హోలీ సంబురాలు

★గ్రామస్థులు, యువతతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): వసంత రుతువు ఆగమనం వేళ జరుపుకునే హోలీ పండుగ సంబురాలను మంగళవారం మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్, పలువురు వార్డుసభ్యులు గ్రామస్థులు, యువతతో కలిసి రంగులు పులుముకొని సంబురాల్లో భాగస్థులయ్యారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామంలో హోలీ సంబురాలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ హోలీ ఆనందానికి ప్రతీక అని, ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డుసభ్యులతో పాటు స్థానిక నాయకులు, చిన్నారులు పాల్గొన్నారు.